**కుదురుకోలేకపోతున్న కుర్ర హీరోయిన్లు.**

హీరోయిన్స్ అందంగా ఉంటారు... అయితే అందంగా ఉన్నవాళ్లంతా హీరోయిన్స్ కాలేరు. అందుకు అభినయం తెలియాలి... అదృష్టం ఉండాలి... లౌక్యం కూడా ఉండాలి. ఎంత అందంగా ఉన్నప్పటికీ ఇవి లేకపోతే ఇక్కడ నెగ్గుకు రావడం కష్టమే. కథానాయికల వరకూ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి... చేజారిపోయేవే ఎక్కువగా ఉంటాయి. అందువలన అవకాశాలను దక్కించుకోవడమే వారి ముందున్న పెద్ద పజిల్.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**చెన్నై చేరుకున్న ధోనీకి ఘనస్వాగతం**

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.


సూర్యాపేట | గురువారం | 27-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 14 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలి

- ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా
- ఢిల్లీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్
- ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి26 ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ కమ్ రైల్ ప్రాజెక్ట్, డ్రైపోర్ట్, రక్షణ రంగ ప్రాజెక్టులకు సహకరించాలని, సెమీకండక్టర్ల ప్రాజెక్టు తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరతపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు. అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక ప్రధానితో సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం అని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్ లదేనని అన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులు సాధించుకుని వస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అటు, బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారని, కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందారని వివరించారు. కేటీఆర్ బిజినెస్ పార్టనర్ కేదార్ దుబాయ్ లో అనుమానాస్పదంగా చనిపోయారని, ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు అని రేవంత్ వెల్లడించారు. ఈ మిస్టీరియస్ మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు జ్యుడిషియల్ ఎంక్వైరీ కోరడంలేదని నిలదీశారు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై ఇప్పుడేమీ మాట్లాడబోనని, ప్రాజెక్టులపై సాంకేతిక నివేదికలు వచ్చాకే మాట్లాడతానని అన్నారు.



# శివరాత్రి పర్వదినం రోజున ముగిసిన కుంభమేళా

- ప్రయాగ్ రాజ్ నుండి 4,500 బస్సులు, వందలాది ప్రత్యేక రైళ్లు ఏర్పాటు
- ఇప్పటి వరకు 64 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా ఈరోజుతో ముగియనుంది. ఈరోజు ముగింపునకు తోడు శివరాత్రి కావడంతో భక్తులు భారీగా తరలి వచ్చి, గంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ సహా పొరుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లు భక్తులతో కిక్కిరిసి పోయాయి. కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నుండి 4,500 బస్సులు, 350 ప్రత్యేక రైళు దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం కావడంతో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కుంభమేళాకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర ప్రదేశ్ వెల్లడించింది. ఈ ఒక్కరోజు ఉదయం 11 గంటల వరకు 90 లక్షల మంది పుణ్యస్నానమాచరించినట్లు తెలిపింది.

# కేంద్రం వైఖరి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

## ఈ విషయంలో స్టాలిన్ కు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా

- దక్షిణాది రాష్ట్రాల మెడపై డీలిమిటేషన్ కత్తి వేలాడుతోందన్న స్టాలిన్
- అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో 100 వరకు లోక్ సభ సీట్లు తగ్గిపోతాయని వెల్లడి
- స్టాలిన్ వాదనలతో పూర్తిగా ఏకీభవిస్తున్నామంటూ ట్వీట్
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి26 జనాభా ప్రాతిపదికన పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్) జరిగితే, తమిళనాడులో 8 పార్లమెంట్ సీట్ల కోత తప్పదని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ముఖ్యమంత్రి స్టాలిన్ కరాఖండీగా చెప్పారు. ఇది ఒక్క తమిళనాడుపైనే కాకుండా దక్షిణాది రాష్ట్రాలన్నింటిపైనా ప్రభావం చూపుతుందని, డీలిమిటేషన్ కారణంగా దక్షిణ భారతదేశంలో 100 వరకు లోక్ సభ సీట్లు తగ్గిపోయే ప్రమాదం ఉందని స్టాలిన్ వివరించారు. దక్షిణాది రాష్ట్రాలు ఎంతో మెరుగైన విధానాలతో విజయవంతంగా జనాభా నియంత్రణ చేశాయని, కానీ ఇప్పుడిలా డీలిమిటేషన్ కారణంగా నష్టపోయేందుకు సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి నష్టదాయక విధానాలకు చోటివ్వరాదని, న్యాయబద్ధమైన, పారదర్శక, సమభావంతో కూడిన విధానం ఉండాలని స్టాలిన్ పేర్కొన్నారు. కాగా, స్టాలిన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. డీలిమిటేషన్ అంశంలో స్టాలిన్ కు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని తెలిపారు. స్టాలిన్ వాదనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని పేర్కొన్నారు. దేశానికి అవసరమైన సమయంలో జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు, ఇప్పుడిలా నష్టం చేకూరేలా వ్యవరించడం తగదని కేటీఆర్ స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో దక్షిణ భారతదేశ రాష్ట్రాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ఈ విషయాన్ని విస్మరించి నియోజకవర్గాల



పునర్ విభజన (డీలిమిటేషన్)ను అమలు చేయాలని కేంద్రం భావిస్తుండడం ప్రజాస్వామ్య వ్యతిరేకం, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకవేళ కేంద్రం డీలిమిటేషన్ కు పట్టుబడితే... కేంద్రానికి రాష్ట్రాల నుంచి వెళుతున్న ఆదాయం ఆధారంగా డీలిమిటేషన్ చేయాలని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధిలో తెలంగాణ, ఇతర దక్షిణాది రాష్ట్రాల పాత్రను ఎవరూ తోసిపుచ్చలేరని స్పష్టం చేశారు. భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా 2.8 శాతం కావొచ్చేమో కానీ, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.2 శాతం కంటే ఎక్కువగా ఉందన్న విషయం మరువరాదని పేర్కొన్నారు

# తమిళ ప్రజలు తనను క్షమించాలన్న అమిత్ షా...

- ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని అమిత్ షా వ్యాఖ్య
- అలాంటి గొప్ప భాషలో మాట్లాడలేనందుకు క్షమించాలని కోరిన అమిత్ షా
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోతుందని జోస్యం

ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని, అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని తమిళ ప్రజలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కోరారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. 2024 బీజేపీకి చారిత్రక ఏడాదిగా నిలిచిందని ఆయన అన్నారు. అదే సంవత్సరం నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని,



మహారాష్ట్ర, హర్యానా, ఇటీవల ఢిల్లీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని తెలిపారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ 2026లో తాము విజయం సాధిస్తామని అన్నారు.

# దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం అవసరంలేదు

- దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనదని, ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల అనర్హత సరిపోతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోదని, క్రిమినల్ కేసులు ఉన్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ అశ్విని ఉపాధ్యాయ్ అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్రం అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈరోజు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జీవితకాల నిషేధం అత్యంత కఠిన చర్య అని



పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని అఫిడవిట్‌లో పేర్కొంది. క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాలం నిషేధం విధించాలా? ఆరేళ్ల నిషేధం విధించాలా? అనేది పార్లమెంటు పరిధిలోని అంశమని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. పార్లమెంటు ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆరేళ్ల నిషేధం విధించిందని సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది.

# జర్నలిస్టులకు ఆహ్వానం

మునుగోడు ఫిబ్రవరి 26 (నిజం న్యూస్): ఫిబ్రవరి 28, 2025 శుక్రవారం రోజు ఉదయం గం.09:45 ని. లకు మునుగోడు నియోజకవర్గ స్థాయి టి యు డబ్ల్యూ జే -143 సమావేశం నూతన మండలమైన గట్టుప్పల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుంది. అలాగే నియోజకవర్గస్థాయి కమిటీని కూడా ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు తప్పనిసరిగా సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి. ఇట్టి సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం, గుర్తింపు కార్డుల అంశానికి సంబంధించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గతంలో సభ్యత్వం కోసం నగదు చెల్లించిన వారు వారి ఫోటోలను తీసుకొని రాగలరు. నాంపల్లి, మర్రిగూడెం, చండూరు, మునుగోడు, గట్టుప్పల్, మండలాలకు చెందిన జర్నలిస్టులు సమావేశానికి హాజరు కాగలరు టీయూడబ్ల్యూజే -143 జిల్లా అగ్ర నేతలు సమావేశానికి హాజరవుతున్నారు.

**కృతజ్ఞతలతో...**
**ఆహ్వానిస్తూ**
**TUWJ-143 నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మీకాంత్**
**మునుగోడు నియోజకవర్గం**
**నల్లగొండ జిల్లా**
**స్థలం: రైతు వేదిక గట్టుప్పల్**
**మొబైల్ నెంబర్.9666588862**

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



### -రాజపేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజపేట,ఫిబ్రవరి (నిజంచెపుతాం)మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణంతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తెల్లవారు జాము నుంచే భక్తులు, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, కేదారి గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్ నేత,బల్ల మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ శివాలయంలో ప్రత్యేక పూజలు



### - నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి26,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండలోని శివాలయం ఎంతో మహిమ గలిగిన దేవాలయం ఇక్కడ భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయపూజారిశరత్చంద్ర,రాజు,జస్వంత్యాదవ్,భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డుకు మరమ్మతులు చేయించిన సుర్విరాజు గౌడ్





సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి26 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధి గొల్లగూడెం,నాగవారిగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు వేయాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు,ప్రజాప్రతినిదులకు వినతి పత్రాలు ఇచ్చినా ఆ రోడ్లను పట్టించుకున్న నాధుడే లేడు,నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గొల్లగూడెం గ్రామంలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పూర్తిగా గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డును మట్టి పోయించాలని ఆ గ్రామ ప్రజలు కోరిన వెంటనే టిప్పర్లతో మట్టి పోయించారు బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్.ఈ కార్యక్రమంలో గొల్లగూడెం బూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్, గోధుమగడ్డ నరేందర్ రెడ్డి,గోధుమగడ్డ మధు రెడ్డి,గోధుమగడ్డ రంజిత్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,నరేష్ గౌడ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి26,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి.ఈ నేద్యంలో దేవస్థానం వారు రమణారెడ్డికి శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,పార్టీ కార్యకర్తలు,దేవాలయం అధ్యక్షులు,సభ్యులు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



చౌటుప్పల్,ఫిబ్రవరి 26(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్ లోగల నూతన శివాలయంలో బత్తుల విప్లవ కుమార్(బివికె) దంపతులు మహా శివరాత్రి సందర్భంగా మహా శివలింగానికి పాలాభిషేకం చేశారు.అనంతరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్(బివికె) మాట్లాడుతూ..భక్తి,శ్రద్ధ మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన మహా శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.ఈ పవిత్రమైన రోజున భగవంతుడు శివశంకరుడు మన జీవితాలలో శాంతి, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరారు.మహా శివరాత్రి రోజు మనం భగవంతుని సేవలో ఉండి, సత్కార్యాల్లో నిమగ్నమై ఉండటానికి చక్కని అవకాశం.ఈ దివ్యమైన రోజు, ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, సమృద్ధిని కలిగించాలని కోరారు.

# అనపర్తి రామాలయానికి రథం బహుకరణ





అనపర్తి , నిజం చెప్తా న్యూస్, ఫిబ్రవరి 26: స్థానిక పాత ఊర్లోని సత్తి పోతారెడ్డి తేతలి రామిరెడ్డి గార్ల రామాలయమునకు గ్రామానికి చెందిన శ్రీ కర్రి ధర్మారెడ్డి( గోశాల) శ్రీమతి మంగాయమ్మ దంపతులు వారి కుమారుడు వీర రాఘవ రెడ్డి శ్రీమతి మాణిక్యం దంపతులు చిరంజీవులు జాహ్నవి,రూపిణి గంగ తొలుత వేద పండితులు రెడ్డి సురేష్ శర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్టీలు రథం బహూకరించారు. పూజ అనంతరం నూతన రథంలో ఉత్సవ మూర్తులను కొలువు తీర్చి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. దాతల సంకల్పం ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఈ రథంలో కొలువు తీర్చి గ్రామోత్సవం నిర్వహించడానికి ఈ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయ కమిటీ అందజేశారు. ఈ కార్యక్రమానికి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి( నరసన్నపేట) శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు పావని దొరబాబు దంపతులు సత్తి పోతా రెడ్డి చిర్ల వీర రాఘవరెడ్డి ద్వారంపూడి సత్తిరెడ్డి (నల్లబ్బు ) చింత వెంకట రామారెడ్డి మేడపాటిచెల్లారెడ్డి రెడ్డి సతీష్ వేదాంతం భాస్కరాచార్యులు కృష్ణ తేజ కూరగాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు మొక్కు చెల్లించుకున్న...బొంతు శ్రీదేవి, రామ్మోహన్ దంపతులు



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 26(నిజంచెపుతాం) చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,రామ్మోహన్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పసుల నరేష్ యాదవ్,పవన్,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# వివాహిత మిస్సింగ్



చౌటుప్పల్,ఫిబ్రవరి 26(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధి కైతపురం గ్రామంలో వివాహిత మిస్సయిన సంఘటన చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖైరతాపురం గ్రామానికి చెందిన గోపనబోయిన లింగస్వామి(37) వృత్తిరీత్యా డ్రైవర్ కాగా అతనికి పోచంపల్లి మండలం హైదర్ పూర్ గ్రామానికి చెందిన లావణ్య(27) తో వివాహం జరగగా,వారికి ముగ్గురు పిల్లలు,ఇద్దరి కుమార్తెలు ఒక కుమారుడు విష్ణ ప్రియ(8),జశ్విత(5), ఆయాన్ష్(3)కాగా ఎప్పటి లాగానే తేదీ25న మంగళవారం రోజు రాత్రి 9:00 గంటలకు కుటుంబ సభ్యులందరూ భోజనం చేసి నిద్రపోయారని,తేదీ 26 బుధవారం ఉదయం నిద్ర లేచేసరికి లావణ్య కనిపించలేదని,అతను పరిసర ప్రాంతాల్లో మరియు చుట్టుపక్కల వారి ఇళ్లల్లో కూడా వెతికినా ఫలితం లేకపోయిందని తెలుసుకొని తన భర్త లింగస్వామి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారన్నారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# వివాహిత మిస్సింగ్



చౌటుప్పల్,ఫిబ్రవరి 26(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో వివాహిత మిస్సయిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన దేశగొని మల్లేష్(39)వృత్తి రీత్యా పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు.తాను అలివేలు అలియాస్ అంజలి(34)తో 16 సంవత్సరాల క్రితం వివాహం కాగా,వారికి ఇద్దరు పిల్లలు కుమార్తె అక్షిత(13),కుమారుడు అర్జున్,వీళ్లు వలిగొండ రోడ్డు లో గల హెచ్ఎండిఏ వెంచర్ లో నివాసం ఉంటున్నారు. కుమార్తె అక్షిత తన అమ్మమ్మ తో లింగాజిగూడెంలో ఉంటుడగా,తను,తన భార్య,కుమారుడు ముగ్గురం నివాసం ఉంటుండగా,మల్లేష్ తన వ్యక్తిగత పని మీద నల్లగొండకు వెళ్ళగా మధ్యాహ్నం 2:20 గంటలకు తన భార్యకు ఫోన్ చేయగా,అతని కుమారుడు అర్జున్ ఫోన్ ఎత్తి మాట్లాడారు.అతని తల్లి అతన్ని అమ్మమ్మ ఇంట్లో దింపి బ్యాంకుకు వెళ్లి తిరిగి వస్తానని చెప్పి,ఫోన్ కూడా తన దగ్గరే ఉంచి వెళ్లిందని తనతో చెప్పాడని తెలిపారు.ఆమె వెళ్లిన నుండి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని అతను పరిసరాల ప్రాంతాలలో మరియు తెలిసిన వారికి ఫోన్ చేసి వెతికాడు.కానీ అది ఫలించలేదు.అతను చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేసి తన భార్య ఆచూకీ కనిపెట్టాలని వాపోయారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలియజేశారు.

# టాబ్లెట్లు వాడేవారికి షాకిచ్చిన సిడిఎస్సిఓ



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): దేశంలోని ఔషధాల నాణ్యతను పర్యవేక్షించే సంస్థ సిడిఎస్సిఓ, టాబ్లెట్లు వాడేవారికి షాకిచ్చింది. ప్రతి నెలా మార్కెట్ నుంచి పలు రకాల మందుల నమూనాలను సిడిఎస్సిఓ సేకరించి వాటిని పరీక్షిస్తుంది. ఈ క్రమంలోనే డిసెంబర్ 2024 నివేదిక ప్రకారం 84 బ్యాచ్ ల మందులు నాణ్యత లేనివి(ఎన్ఎస్క్యూ)గా ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే పలు రకాల మందులు, ఈ 84 బ్యాచ్‌లలో ఉన్నాయని తెలిపింది. అవి అనేక మంది ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నాయని పేర్కొంది.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 26:- మహాశివరాత్రి సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సారధ్యంలో స్థానిక శివాలయాల్లో అభిషేకాలు చేసారు.అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 1006వ రోజు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, పత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, ఫౌండేషన్ సభ్యులుఉభయ గోదావరి జిల్లాల ఫౌండేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు తెలిపారు.అన్నప్రసాద వితరణకు సహకరించిన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ మండపాక నాగబాబు అన్నపూర్ణ సలీం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో అపశృతి

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా):ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,తాడిపూడిలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో పుణ్యస్నానానికి దిగిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. ఓ యువకుడి మృతదేహం లభ్యం కాగా, గల్లంతైన యువకులు కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కూటమి ఎంమ్మెల్సీ అభ్యర్ది పేరాబత్తులను గెలిపించండి

**- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంమ్మెల్సీ స్థానానికి కూటమి తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు పేరాబత్తుల రాజశేఖరం పోటీ చేస్తున్న తరుణంలో పట్టభద్రులంతా ఆయనను గెలిపించు కోవలసిన ఆవశ్యకత ఉందని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, నియోజకవర్గ మండల కేంద్రమైన రామవరం తమ పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలోని 4 మండలాల గ్రాడ్యుయేట్ ఓటర్లు విజ్ఞతతో అలోచించి తమ ఓటును వినియోగించు కోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, గత ఐదు సంవత్సరాల విధ్వంసం నుండి రాష్ట్రం కోలుకోవడం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కృషి చేయడం జరుగుతుందన్నారు. వారికి కేంద్రం నుండి నరేంద్రమోడి పెద్ద ఎత్తున సహకారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి నేపథ్యంలో కూటమికి 164 సీట్లు ఇచ్చినట్లు అదే ఒరవడిని, చొరవని కొనసాగించే విధంగా శాసనసభకు పెద్దఎత్తున మెజారిటీ ఇచ్చిన విధంగానే శాసనమండలిలో కూడా కూటమికి మెజారిటీ వచ్చేటట్లు పట్టభద్రుల ఎంమ్మెల్సీ ఎన్నికలలో పేరాబత్తుల రాజశేఖరంకు ప్రధమ ప్రాధాన్యత ఓటుని వేసి గెలిపించవలసిందిగా ఆయన కోరారు. బ్యాలట్ పేపర్ లో పేరాబత్తుల రాజశేఖర%శీ% 1 సంఖ్యలో ఉన్నారని, దానికి ఎదురుగా 1 అంకె వేయడం ద్వారా మొదటి ప్రాధాన్యత ఓటుతో వారిని గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు.

## భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు



**- ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ**
**- బారులు తీరిన భక్తులు**
**- ఘనంగా శివరాత్రి వేడుకలు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 26:- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం దేవాలయం వీధి, శ్రీ ఉమా రాజరాజేశ్వరి సమేత శ్రీ భాను లింగేశ్వర స్వామి దేవాలయం లో ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి.తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు సమీపంలో గల శైవ క్షేత్రాలకు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు.వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు ఎక్కడికక్కడ మార్మోగాయి.భక్తులు ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మర్మోగించారు.స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. .ఈ.ఓ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అంతేకాక మహాశివరాత్రి సందర్భంగా వాసవి క్లబ్ కే సి జి ఎఫ్ గోల్డెన్ జూబ్లీ, నేతి జర్ల వీర సుబ్రహ్మణ్యేశ్వర శ్రీ వెంకట రామలక్ష్మీదేవి, సి కాంతిలాల చౌదరి శ్రీ చంద్రకిరణ అండ్ జనరల్ స్టోర్ రాజాజీ వీధి వారు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులను ఎక్కువగా ఆకట్టుకుంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హరహర మహాదేవ శంభో శివ శంకర...

**- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు**
**- భక్తులతో కిట కిట లాడిన శివాలయాలు**
**- ఎక్కడ చూసినా శివనామ స్మరణ**





మచిలీపట్నం,ఫిబ్రవరి26, నిజం కృష్ణా జిల్లా బ్యూరోమహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. హర హర మహాదేవ శంభో శివ శంకర అంటూ భక్త జనకోటి స్వామివారి దర్శనార్థం తరలి వచ్చారు.మచిలీపట్నంలోనీ దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.శివనామ స్మరణతో భక్తులు పులకరించి పోయారు.వేకువ జామునే భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయాలకు తరలి వచ్చారు. ప్రాతః కాలమున నుండే శివుని దర్శనం కోసం భక్తులు బారులుతీరి శివాలయాలు వద్ద కనిపించారు.దేవాలయాల్లో పెద్ద ఎత్తున అభిషేకాలు,అర్చనలు,పూజలు జరిగాయి. మహా శివరాత్రి పురస్కరించుకొని దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో శివరాత్రి వేడుక లు నేత్ర పర్వంగా జరిగాయి.స్వామివారికి అభిషేకాలు, పూజలు ఘనంగా జరిగాయి.మహాశివుని విగ్రహం వద్ద భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు.వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దేసు వెంకట సుబ్రహ్మణ్యం,ఈ. ఓ.రెడ్డి లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.అలాగే స్థానిక చిలకలపూడి లోని శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో వేంచేసి యున్న కైలాస మండపంలో శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి నమక,చమకాలతో రుద్రాభి షేకం,అర్చనలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు టెకి నరసింహం పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు.స్థానిక ఈడేపల్లిలోని మల్లీశ్వరి స్వామివారి దేవస్థానంలో పర్వదిన వేడుకలు నేత్ర పర్వంగా జరిగాయి. నూతనంగా నిర్మించిన మహాశివుని విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈదేపల్లి లోని జోడు గుళ్లలో బిల్వార్చనలు,అభిషేకాలు కనుల పండువగా జరిగాయి.దేవస్థానం కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి మోహన్ రావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.స్వామివారికి చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.దేవస్థానం అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీ కృష్ణ,మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.అలాగే స్థానిక ఖోజ్జిల్లి పేటలోని వేంచేసి శ్రీ నాగేశ్వర స్వామివారి దేవస్థానం లో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి.స్వామివారికి నేత్రపర్వంగా అభిషేకాలు,బిల్వార్చన నిర్వహించారు .అదేవిధంగా స్థానిక నాగులేరు కాల్వలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.వేకువజామునే భక్తులు కాల్వలో స్నానాలు చేసి తమ పూర్వీకులకు పిండ ప్రధానం చేశారు .భక్తుల సౌకర్యార్థం కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.రాష్ట్ర గనుల,ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లురవీంద్ర భక్తుల సౌకర్యాల ను పరిశీలించారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు జరిగాయి.స్థానిక యతిరాజ భవనంలో మహాశివరాత్రి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి.నిర్వాహకులు హేమప్రకాష్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.అలాగే పట్టణంలో పలు శివాలయాలు భక్తులతో కిట కిలాడాయి.

# స్మశానాన్ని ఆక్రమించుకొన్న భూ కబ్జా కోరులు...

**- మోమిడి గ్రామంలో సర్వే నంబరు 300 లు లో 19.90 ఎకరాల స్థలం ఆక్రమణ**
**- ప్రభుత్వ బోర్డులు పెడితే పీకేసిన కూటమి నాయకులు**
**- మరోసారి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు పెట్టేందుకు వెళ్లిన వీఆర్వో వీఆర్ఏ లను అడ్డుకుని తరిమేసిన భూకబ్జాకోర్లు**






నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలంలోని మోమిడి గ్రామంలో సర్వేనెంబర్ 300 లో 19.90 ఎకరాల స్మశాన భూమిని కూటమి నేతలు ఆక్రమించుకొని దాన్ని చదును చేసి, వ్యవసాయం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ భూమి స్మశానానికి సంబంధించినదని ప్రభుత్వ రికార్డుల్లో నమోదయింది.. ఈ భూమిలో కొందరు రోడ్డు పక్కన దుకాణాల కోసం కొట్లు నిర్మించుకోగా, మరికొందరు ఆ భూమి చివరన ఆక్రమణలు చేసి భవన నిర్మాణాలు చేశారు. గత ప్రభుత్వంలో ఈ భూమిలో ఐదు ఎకరాలు స్మశానానికి కేటాయించి మిగిలిన భూమిని జగనన్న ఇళ్ల స్థలాలుగా ఇస్తామని రెవిన్యూ అధికారులు ప్రతిపాదనలు చేయగా టిడిపికి సంబంధించిన కొందరు నేతలు అడ్డుకోవడంతో ఆ ప్రతిపాదన ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు స్థానిక నేతలు ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా, స్థానికులు ఈ విషయం రెవిన్యూ అధికారులకు తెలియజేయగా, చిల్లకూరు తాసిల్దార్ ఫిర్యాదులు పరిశీలించి స్మశాన స్థలంలో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని వీఆర్వో విఆర్ఎల్ కు ఆదేశాలు జారీ చేశారు. వారు బోర్డులు ఏర్పాటు చేసేందుకు వెళ్ళగా భూకబ్జాదారులు వారిని అడ్డుకుని వెనక్కి పంపించేసి, సదరు స్థలంలో ఇప్పుడు పుచ్చ పంట సాగు చేసేందుకు వీలుగా ఈ స్థలాన్ని అంతా సిద్ధం చేసుకున్నారు. గ్రామంలో ప్రజలందరికీ చెందిన స్మశాన స్థలాన్ని భూకబ్జాకోర్ల ఆక్రమణ నుండి కాపాడి, ప్రభుత్వ భూమిని కబ్జా దారులు పరం కాకుండా అడ్డుకోవాలని స్థానిక గ్రామస్తులు మండల తహసీల్దార్ ను కోరుతున్నారు....

# మహాశివరాత్రి వేడుకలువిభిన్న శివలింగాలు..

**- అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోభక్తులను ఆకట్టుకున్నాయి**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 26:-కాకినాడ రామారావు పేట లోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలోని శివలింగానికి పాలు, పండ్లు రసాలు, సుగంధ ద్రవ్యాలతో చేసిన అభిషేకాలను భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, కమిటీ సభ్యులు మాట్లాడుతూ హర హర శంభో శంభో శంకర అంటూ శివనామ స్తోత్రాలతో మారుమోగుతున్న గుండం శివాలయం మహా శివరాత్రిని పురస్కరించుకుని బోలా శంకరుడు శివుడిని భక్తులు బ్రహ్మ ముహూర్తమున మేల్కొని తల స్నానం ఆచరించి భక్తి శ్రద్దలతో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి శివాలయం చేరుకొని అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి తన్మయత్వం చెందారు.మహా దేవుడు లింగం రూపంలో ఉన్న మహనీయుడుకి మహా శివ రాత్రి అంటే ప్రీతికరమైనది శివ రాత్రి ఉపవాసం దీక్షలు చేస్తే శంకరుడు అన్ని పాపాలను హరించి పుణ్యలోకాలను ప్రప్తిస్తాడని అందుకే ప్రతి ఒక్కరు శివరాత్రి ఉపవాసం దీక్ష చేస్తుంటారని వేలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లావణ్య హరి ప్రసాద్, కే దేవి శ్రీనివాసు, భాస్కరు, సతీష్, కొండపల్లి భరత్, కొండపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ ముస్లింల పక్షపాతిగా ఉండాలంటే వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకత చూపాలి..

**- మా అధ్యక్షుడు జవహర్ ఆలీ..**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 26: -ముస్లింల పక్షపాతిగా టీడీపీ... చెప్పుకోవాలంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వెనక్కు తీసుకునేలా వ్యవహరించాలని ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ (మా) కోరింది. పార్లమెంట్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఆపగల బలం టీడీపీ కూటమికి ఉందని అందువల్ల ముస్లిం ప్రయోజనాలు కాపాడాలని మా అధ్యక్షుడు మహమ్మద్ జవహర్ అలీ సూచించారు. బుధవారం జేఎన్టీయూ వద్ద ఉన్న మేవా ఫంక్షన్ హాల్లో మా ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జవహర్ ఆలీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపం కాకుండా ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. ఈ సవరణ బిల్లు వల్ల ముస్లిం ఆస్తులు, ముస్లిం సమూహం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సవరణల వల్ల ఒక వక్ఫ్ బోర్డులో స్వతంత్రం తగ్గించి వాటి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ అజమాయిషి పెరగడమే కాక ఆస్తుల పరిరక్షణకు హానికరంగా మారుతాయన్నారు. ఈ బిల్లును వక్ఫ్ బోర్డుతో పాటు ముస్లిం సంఘాలు ఇతర పౌర సమాజ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటు కమిటీ ఏర్పాటు (జేపీసి) వేసిందని వీరు బిల్లును సమగ్రంగా పరిశీలించి ముస్లిం పెద్దల అభిప్రాయాలను సేకరణ చేస్తారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంట్ కమిటీలో అత్యధికమంది పాలకపక్షాల వారు ఉండటం వల్ల ఈ బిల్లు వారికే అనుకూలంగా చెందే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు సవరణలు చేస్తే వక్ఫ్ ఆస్తులను భూకబ్జా, మాఫియాలు ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని పలు మసీద్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని పార్లమెంటులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపసంహరించేలా చేయాలని ఆలీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మా సభ్యులు ఎస్ ఎజాజుద్దీన్, మహమ్మద్ ఇక్బాల్ ఇక్బాల్ ఆలీ, ఆల్తాఫ్ మహమ్మద్, మహమ్మద్ సియాజుద్దీన్, సయ్యద్ సాలార్, దీన్ తదితరులు పాల్గొన్నారూ

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

### - విచారణ చేపట్టిన ఎస్సై గిరిధర్ రెడ్డి



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 26 నిజం చెబుతాం గూడూరు మండలం లో కొల్లాపురం గ్రామానికి చెందిన పిట్టల వీరన్న తండ్రి రాములు, 40 సంవత్సరాలు అను అతడు చాపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఇట్టి క్రమంలో తను టాటా ట్రాలిని 5,50,000 ఫైనాన్స్లో కొని దానికి కిస్తీలు కట్టడం ఇబ్బంది అవ్వడం వలన ఇంట్లో తన భార్య మన సంపాదించే సంపాదన అంతా కిస్తీలకే సరిపోతుందని మందలించగా క్షణికావేశంలో తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగినది. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు ఎస్సై బి గిరిధర్ రెడ్డి

# శ్రీ అగస్తేస్వరస్వామి దేవాలయం మహా శివరాత్రి జాతర లో వైద్య శిబిరం




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 26 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ డాక్టర్, గుగులోత్ రవి, ఆధ్వర్యంలో శ్రీ అగస్తేస్వరస్వామి దేవాలయం మహా శివరాత్రి జాతర సందర్భంగా అబ్బాయిపాలెం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం మూడు రోజులు పాటు కొనసాగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం, విజయ, ఆశ ఆరోగ్య కార్యకర్తలు మాధవి, రహేల్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎన్నారై లింగంపల్లి హరీష్




చందుర్తి ఫిబ్రవరి 26(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన ఎన్నారై లింగంపల్లి హరీష్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు యాకూబ్, సుబ్బు, మహేష్, వెంకటేష్, గంగాధర్, విజయ్, హైమద్, సాయి, హరిబాబు, రాంబాబు నరేష్, శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం




చందుర్తి ఫిబ్రవరి 26(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 1993, 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలను ఖర్చు చేసి శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. సరస్వతి మాత విగ్రహం చందనగిరి హరికృష్ణ, అలాగే గ్రానైట్ జువ్వాడి అనిల్ రావు లు అందజేశారు. పాఠశాల ఆవరణలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు లింగాల లింగయ్య దంపతులు పూజలు నిర్వహించారు. అలాగే సరస్వతి దేవి పూజ అనంతరం చిన్నపిల్లలకి అక్షర అభ్యాసం చేపించి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వచ్చినటువంటి పిల్లలకు అలాగే స్థానికులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరికీ మంచి చదువుతో పాటు విద్యాబుద్ధులు రావాలనే సంకల్పంతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించామని చెప్పారు. ఈ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, నాయకులు సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, కత్తి తిరుపతి, 1993 10వ తరగతి పూర్వ విద్యార్థులు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు

కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 26(నిజం న్యూస్ ) మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మహబూబా జిల్లా కొత్తగూడ మండలం గుండంతండ అటవీ ప్రాంతంలో రెండు సరస్సుల మధ్య వెలసిన శివాలయంలో శివనామస్మరణలతో భక్తులు మొక్కులు సమర్పించుకుంటున్నారు. కాకతీయుల కాలం నాడు దట్టమైన గిరిజన ప్రాంతంలో12వ శతాబ్దంలో ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఇది శివాలయానికి రెండు వైపులా సరస్సు ఉండడం ప్రత్యేకత. ప్రతాపరుద్రుడు రాత్రి నిర్మాణంతో శిల్పకలను ఉట్టిపడే విధంగా ఆలయాన్ని నిర్మించారు. దేశంలోనే పడమటమకు ద్వారం ఉండే విధంగా కాకతీయులు నిర్మించారు. గిరిజన ప్రాంతంలో నిర్మించడం వలన గిరిజన ఆడపడుచు జడల రామక్క నిత్యం శివార్చన చేయడం వలన ఇట్టి దేవాలయానికి గుండం రామకంగా పేరు. ఇప్పటివరకు ఆలయ అభివృద్ధికి ఏ ప్రభుత్వం నిధులు వెచ్చించకపోగా అడవిలో ఉన్నటువంటి శివాలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టగా సగభాగం శివాలయం ధ్వంసం అయింది. ఈ శివాలయంలో రెండు గ్రామాల ప్రజలు తమ సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం మహాశివరాత్రిని నిర్వహిస్తున్నారు. శివాలయానికి సొంత జిల్లా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాకుండా పక్క జిల్లాలైన ఖమ్మం,కరీంనగర్ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు ఇట్టి శివాలయంలో శివుడు తో పాటుగా వెంకటేశ్వర స్వామి వీరభద్ర స్వాములు కొలువై ఉన్నారు శివుడి భక్తుగా పేరుందిన గిరిజన ప్రాంతానికి చెందిన గుండం రామక్క విగ్రహం కూడా కొలువుదిరింది. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. శివనామ స్మరణలతో అటవీ ప్రాంతం మార్మోగింది ఈ సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా మంత్రి సీతక్క




ఆలయ అభివృద్ధికి 25 లక్షలు రూపాయలు నిధులను అందించారు ఇట్టి నిధులతో స్థానపు ఘట్టాలు చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 24 (నిజం చెపుతాం) శివరాత్రి పర్వదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు సభ్యుడు తూడి మేఘారెడ్డి బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.





# మార్చ్ 2వ తేదీ ఆదివారం వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 24 (నిజం చెపుతాం)మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గార్లు,వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ముల రేవంత్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రి కి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.



# పిల్లలమర్రి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాము

### - తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

తుంగతుర్తి ఫిబ్రవరి 26 నిజం చెపుతాంశివరాత్రి పర్వదినాన పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై వుండాలని, కాకతీయుల కాలంలనాటి పురాతన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినం రోజున సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మహా శివరాత్రి సందర్భంగా పిల్లలమర్రి గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ ఎరకేశ్వర ఆలయం, మహదేవ నామేశ్వర ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయాలను దర్శించి పూజలలో, అభిషేకం కార్యక్రమాలలో పటేల్ రమేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను ఆ మహాదేవుడు చల్లగా చూడాలని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ ద్వారా పిల్లలమర్రి గ్రామంలో పర్యాటక అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. గ్రామంలో స్థల సేకరణ చేసిన తరువాత టూరిజం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. టూరిజం కార్పోరేషన్ ద్వారా ఇంకా రెండు కోట్ల రూపాయలు కేటాయించి పిల్లలమర్రి గ్రామాన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని,జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, రమేష్ నాయుడు, ఫారూక్, బైరబోయిన శ్రీనివాస్,



సైదిరెడ్డి, ,వల్దాసు దేవేందర్, బొలిశెట్టి మధు, తదితరులు పాల్గొన్నారు

# సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



నేరేడుచర్ల ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని బృగ మాలిక సోమేశ్వర సోమప్ప దేవస్థానం ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేరు పైన పూజారి శ్రీనివాస్ శాస్త్రి



ప్రత్యేక పూజా కార్యక్రమం అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నేరేడుచర్లవ్యవసాయ మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి సోమప్ప ఆలయ చైర్మన్ సత్యనారాయణ వైస్ చైర్మన్ లొంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు సోమయ్య, పాలకవర్గ సభ్యులు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ గణేష్ రెడ్డి పాలకవర్గ సభ్యులు గుడి పూజారి శ్రీనివాస శాస్త్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . సోమప్ప దేవాలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు . రహీం , అఖిల్ ,పెద్దపంగా విజయ్ , సిద్ధపంగు రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ ,ఇసాక్, గంట సైదులు, కర్ణం వినోద్, వీరబాబు, వంశీ రెడ్డి భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో సోమప దేవాలయానికి తరలివచ్చారు



## బూరుగడ్డ దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్ మహాశివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా బూరుగడ్డ శివాలయంలో, స్వామివారికి పూజ అనంతరం స్వామివారి శేష వస్త్రములు అందజేస్తున్న దేవాలయ చైర్మన్ చిమట చిన్న సైదులు యాదవ్, అనంతరం దేవాలయంలో చిమట సోమలింగం యాదవ్ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ సింగిల్ విండో చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేష్ముకు దేవాలయ కమిటీ చైర్మన్ ఎరగాని గురవయ్య గౌడ్ మరియు దొంగరీ సత్యనారాయణ ధర్మకర్తలు వేముల నరసింహారావు గడ్డం అంజయ్య హనుమంతరావు, కృష్ణ ప్రసాద్, మరియు రాగం లింగయ్య ఎరగాని నరసింహారావు, ఎరగని సైదులు,భక్తులు వందలాదిమంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించినారు

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం శివనామ స్వరం

**- శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ పరిధిలోని ప్రియ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం 5 గంటల నుంచి. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి అలంకరణ ప్రత్యేక అభిషేకాలు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సెంటర్ రామాలయం గుడి నుండి అమ్మవారి ఊరేంపుగా స్వామివారికి బిందె తీర్థం శివాలయం తీసుకొని వచ్చి 9 గంటలకు గణపతి పూజా కార్యక్రమం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమం అభిషేకం గోత్రనామాలతో శివనామ స్వరం వినిపించేలా ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయానికి అశేష జనాభా అని రావడంతో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కాకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించారు నేరేడుచర్ల శివాలయం అంటే గొప్ప ప్రసిద్ధి





చెందిందని పట్టణ వాసులకు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణం కూడా రాత్రి పది గంటల 30 నిమిషాలకు జరుగును భక్తులందరూ పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాచకొండ రామ కోటేశ్వరరావు దేవాలయానికి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు దగ్గరుండి పర్యవేక్షించారు. తదనంతరం శివాలయానికి వచ్చిన భక్తులకు తీర్థ, ప్రసాదాలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**- పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో.**

– విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవులపల్లి జనార్ధన చారి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్:మహాశివరాత్రి పర్వదినంసందర్భంగా నేరేడుచర్ల బ్రహ్మంగారి దేవాలయంలో శివయ్య, బ్రహ్మంగారికి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించరు విశ్వబ్రాహ్మణ సంఘంనేరేడుచర్ల మండల అధ్యక్షుడు దేవులపల్లి జనార్ధన చారి మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు అయ్యప్ప గురు స్వామి కొత్తూరు వెంకటేశ్వర్లు, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి ,కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకలపల్లి శంకరాచారి, సూరోజువెంకటేశ్వర్లు, స్వర్ణకార సంఘం ఉరిమిళ్ళ రామ్మూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తంగళ్ళపల్లి మట్టా చారి శ్రీపాదపు రామాచారి ,వేణు, సతీష్, పాల్గొన్నారు,అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలు అందించారు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బ్రహ్మంగారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**- నియోజకవర్గ స్థాయిలో హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో కార్యక్రమాలు.**

**- మాజీ జెడ్పిటిసి గోపాల్ నాయక్**

పాలకవీడు ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్:పాలకవీడుమండల కేంద్రంలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల కార్యక్రమాల సమావేశం బుధవారం మాజీ జడ్పిటిసి గోపాల్ నాయక్ నిర్వహించారు 28/02/2025 న నియోజకవర్గం కేంద్రం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నందున పాలక వీడు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ తులసి రామ్ నాయక్, సైదులు నాయక్ లు, మాట్లాడుతూ పాలకీడు మండలంలో పార్టీ లకు అతీతంగా గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు లాయర్లు డాక్టర్లు గిరిజన మేధావులు కార్మికులు కర్షకులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ బుక్యా గోపాల్ నాయక్ తాజా మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్, నాయకులు ధరావత్ నవీన్ నాయక్, రమావత్ పాండు నాయక్, బానోతు భాస్కర్ నాయక్, ఆర్టీసీ సైదా నాయక్, మధు నాయక్, వి.టి.నాయక్, శ్రీను నాయక్, నాగేశ్వరావు నాయక్, సిరి హాస్పిటల్ నాగు నాయక్, రవీందర్ నాయక్ గోవింద్ నాయక్, నరి నాయక్, చరణ్ నాయక్, సందీప్



నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగాఅలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

– డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు కందుకట్ల అనంత ప్రకాష్.



పాలక వీడు ఫిబ్రవరి 26 నిజం చెపుతాం న్యూస్: ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల్లో నిజాయితీపరుడునిరాడంబరుడు విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యలపై గత ఆరు సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఉమ్మడినల్లగొండ జిల్లా డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు కందగట్ల అనంత ప్రకాష్ కోరారుగత ఈ దేశంలో భావి భారత నిర్మాతలుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతలు ఉన్న ఉపాధ్యాయులందరూ ఆలోచించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మరియు అణగారిన వర్గాల ప్రజల కోసం గొంతు విప్పుతున్న నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరుతున్నాను . విద్యాధికులు అయిన మీరు ప్రభుత్వ విద్య వ్యవస్థను మీ సమస్యల పరిష్కారం కోసం కాపాడడానికి నిరంతరం పనిచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరారు.

# జర్నలిస్ట్ రఘు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

**- రఘు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం**

**- సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**

కోదాడ, ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం)కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రఘు మృతి పత్రికా రంగానికి తీరనిలోటని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రఘు పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా చేపట్టినటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను రఘు



సారధ్యంలో చేపట్టి విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఆదేశాలు ఇచ్చిన ప్రతి పనిని 100 శాతం విజయవంతం చేసేవాడని , మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోయామని ఆవేదన చెందారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని , ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో రఘు ఆశయాలను నెరవేర్చినందుకు తప్పనిసరిగా ముందుంటానని పేర్కొన్నారు. అదేవిధంగా పలువురు నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు రావిళ్ళ కృష్ణారావు చింత బాబు మాదిగ పిట్టల భాగ్యమ్మ తదితరులు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ప్రింట్%ఒ%ఎలక్ట్రానిక్ జర్నలిస్టు సభ్యులు ఉన్నారు.

## శివాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**

తుంగతుర్తి, ఫిబ్రవరి 26 నిజం చెపుతాంవెంపటి గ్రామంలోని వందల ఏళ్ల నాటి బోగలింగేశ్వర పురాతన శివాలయ అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం శివాలయంలో గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ధనవంతు సహాయంగా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకన్న ,నరసయ్య, రాజయ్య లు సాలువతో ఘనంగా సన్మానించారు.

## మహాశివరాత్రి సందర్భంగా హుడా కాలనీ లో శివాలయంలో ప్రత్యేక పూజలు

**- శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్. మాధవ రెడ్డి.**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 ( నిజం చెపుతాం ) : – నమస్తే శేరిలింగంపల్లి కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు చందానగర్ హుడా కాలనీ లోని శివాలయంలో నేడు మహా శివరాత్రి సందర్భంగా ఆ మహాదేవుని అభిషేకానికి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి అనే నినాదం తో చందానగర్ హూడ కాలనీ శివాలయం కి విచ్చేసిన భక్తులకు తెల్లవారుఝాము నుండి మట్టి కుండల్లో స్వచ్ఛమైన ఆవుపాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా %ణతీ%. మాధవ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులు కావాలని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మన జీవన విధానంలో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని



కాపాడుకోవడంలో ప్రభుత్వాల బాధ్యత ఎంత ఉందో, ప్రతి మనిషి బాధ్యత కూడా అంతే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాస రావు, హాఫీజ్పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, సరోజ్ ప్రదీప్, గణేష్, రవికాంత్, భాను ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శివరాత్రి మహా పర్వదినం

**- సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ**



అంబర్పేట్: ఫిబ్రవరి26( నిజం చెబుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్ పెట్ ప్రజలందరికీ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో న ం ఖ న ం తో షా ల తో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,హనుమంత్ రెడ్డి,జగన్,చక్రి,విష్ణు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి చే నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 ( నిజం చెపుతాం ) : – కాప్రా డివిజన్ లక్ష్మి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫర్మర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా కాలనీ లో నివాసం ఉంటున్న ప్రజలు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపి శాలువా తో సత్కరించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సౌకర్యం కూడా కల్పించాలని ఎమ్మెల్యేకి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా డ్రైనేజ్, మంచి నీటి వసతి కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి బద్రుద్దిన్ , మల్లారెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ బాబు యాదవ్ పోతుల, ప్రధాన కార్యదర్శి బండి



శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఎస్. కిరణ్, మల్లెల వెంకటేశ్వర్లు, సి.హెచ్ శివ రామకృష్ణ , రావుల కరుణాకర్ గౌడ్, బండి రాజు, దొలికి సాయికృష్ణ, నర్సింగ్ రావు, బండి రామకృష్ణ గౌడ్, మల్లెల ఉమ రాణి , సి. హెచ్ గాయత్రి , సుధా రాణి పోతుల, బండి మౌనిక, దొలికి మనీషా, సుప్రియ , సంధ్య తదితరులు పాల్గొన్నారు..

## ఉప్పల్ మినిస్ల్టీపారామంలో అలరించిన కథ భరతనాట్య నృత్యాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26( నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో శివరాత్రి పండుగ సందర్భంగా పార్కి స్కూల్ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్ భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేష్ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనై, తులసి దాస్ భజన, వర్ణం, సరస్వతి , శివ కైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులూ కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవన లు ప్రదర్శించి మెప్పించారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎంక్లేవ్ లో ఆయన పర్యటించారు అక్కడ నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బద్రుద్దున్, మల్లారెడ్డి, గణేష్, కాశీ నాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేశ్, సుధీర్, రవికాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ హైదరాబాద్ 26( నిజం చెబుతాం)కాప్రా డివిజన్ లక్ష్మి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి బద్రుద్దిన్ మల్లారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, కిరణ్, వెంకటేశ్వర్లు, శివ రామ కృష్ణ కరుణాకర్ ఉమ రాణి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన ఓ ఎక్సైజ్ మహిళ ఎస్సై, కానిస్టేబుల్



నిర్మల్ జిల్లా,బ్యూరో న్యూస్ ఫిబ్రవరి 26(నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో మంగళవారం సాయంత్రం అదిలాబాద్ రేంజ్ ఏసీబీ మరియు డీఎస్పీ ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు. సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించగా, ఎక్సైజ్ మహిళ ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్ లంచం తీసుకునే విషయంలో పట్టుబడ్డారు. అయితే బైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు తెల్లకల్లు వ్యాపారులు తమ తమ పరిధిలో తెల్లకల్లు అమ్ముకునే నేపథ్యంలో " ఇటీవల ఒకరు తెల్లకల్లు అమ్మకం తమ కేటాయించిన పరిధి కాకుండా మా అద్దుల్లోకొచ్చి ప్యాకెట్లు రూపంలో అమ్ముతున్నారని ఫిర్యాదు దారుడు కంప్లైంట్ ఇవ్వగా, హద్దులోకి రాకుండా చూసుకుంటానంటూ, సదర్ మహిళ ఎస్సై దాదాపు పదివేల రూపాయల అమౌంట్ లంచం అడిగినట్లు ఫిర్యాదుదారుడు ఏసీబీకి సమాచారం అందించారు. దీంతో పక్కా సమాచారం అందుకున్న ఏసీబీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా ఎస్సై, కానిస్టేబుల్ ని అదుపులోనికి తీసుకున్నారు.

## కల్లూరు అప్పయ్య కాశ్మీరా మహా పుణ్యక్షేత్రం వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



తల్లాడ ఫిబ్రవరి 26 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు అప్పయ్య కాశ్మీరా మహా పుణ్యక్షేత్ర వేడుకల్లో పాల్గొన్నటువంటి పాలక మండల సభ్యులు ఎనుముల రాము హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న మరియు హెల్త్ డిపార్ట్మెంట్ పెద్ద పుల్లయ్య హెల్త్ సూపర్వైజర్ జే భాస్కర్ సిహెచ్ఓ ఏ నిర్మల ఏఎన్ఎం విజయలక్ష్మి ఏఎన్ఎం బి ప్రశాంతి ఆశ వర్కర్ బి లక్ష్మి ఆశ వర్కర్ బి జములమ్మ ఆశ వర్కర్ తదితరులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క మహాశివరాత్రి వేడుకలకు వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి సమస్యలు రాకుండా ఎలాంటి ఇబ్బందికరంగా ఉండకుండా ప్రజలకు మరియు భక్తులకు ఆరోగ్యపరంగా మందులు మరియు వాటర్ ప్రాబ్లం లేకుండా బోజన విషయంలో క్యూ లైన్ పాటిస్తూ వెహికల్స్ పట్ల క్యూలైన్ పాటిస్తూ దర్శనం పట్ల క్యూ లైన్ పాటిస్తూ ఆలయ ధర్మకర్తలు మరియు పెద్దలు పాలకమండ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

## ఎమ్మెల్సీ ఎన్నికలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల, ఫిబ్రవరి 26 (నిజం చెపుతాం). బుధవారం రోజున వివేకానంద మినీ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో రూట్ బస్సు లను పరిశీలించారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 71, పోలింగ్ కేంద్రాల్లో 53, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో 20, ఉపాధ్యాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్స్ 35000 వేల 280 మంది పట్టభద్రులు ,17 వందల 69, మంది టీచర్స్ ఓటర్ ఉన్నారు అని తెలిపారు.రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.12 సెక్టర్లలో ప్రతి రూట్ బ్యాలెట్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా ఎలక్షన్ అధికారులు ఆర్డీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మేయర్ అమర్ సింగ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు,తుంగతుర్తి రవి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 26 (నిజం చెబుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన నివాసంలో నిర్వహించిన వేడుకలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని మాజీ మేయర్ అమర్ సింగ్ ను శాలువా తో సత్కరించి , జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో సుదీర్ఘ కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కొల్తూరు సాయి, నీలారపు అయిలయ్య యాదవ్, బోడిగె ఉదయ్ రాజ్ గౌడ్, జలగం శరత్ గౌడ్,ప్రశాంత్,వెంకటేష్ గౌడ్, యాసారం సాయి,శ్రీకాంత్, రవి యాదవ్,నవీన్ తదితరులు పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కీసరగుట్ట ఆలయంలో కాలికి గాయమైన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసిన సిపి సుధీర్ బాబు ఐపీఎస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 26( నిజం చెబుతాం)మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రారంభమైన కీసరగుట్ట బ్రహ్మోత్సావాల బందోబస్తు ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనుకోకుండా కాలికి గాయం అయ్యి అస్వస్థతకు గురైన ఒక వ్యక్తికి కమిషనర్ స్వయంగా దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించి తన గొప్ప మనసును చాటుకున్నారు.తక్షణమే మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఉత్సవాల ప్రారంభానికి 15 రోజుల ముందుగానే తాము భద్రత ఏర్పాట్లు మొదలుపెట్టామని, అన్ని స్థాయిల సిబ్బందికి తగువిధంగా సూచనలు అందించామని, పలుమార్లు సమావేశాలు నిర్వహించామని సిపి పేర్కొన్నారు. రాచకొండ నుండి మాత్రమే కాక హైదరాబాద్ సైబరాబాద్ కమిషనరేట్ ల నుండి కూడా సివిల్ ట్రాఫిక్ విభాగాల అధికారులు సిబ్బంది బ్రహ్మోత్సవాల బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని, మొత్తం 2500 మంది అధికారులు మరియు సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించామని తెలియజేశారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేశామని, ఆకస్మాత్తుగా తోపులాటలు, ట్రాఫిక్ జాములు ఏర్పడకుండా బారికేడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ ద్వారా ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. వీఐపీలతోపాటు సామాన్య భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా దైవదర్శనం జరిగేలా తగువిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

## మాదిగ అమరుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



లిబోనకల్ ఫిబ్రవరి 26. నిజం చెపుతా%శీ%:మండల పరిధిలో ఉన్న మోటమర్రి గ్రామంలో బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ కుమార్ మాదిగ విచ్చేశారు. కూరపాటి సునీల్ మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించాలని 30 సంవత్సరాల ఎమ్మార్పీస్ ఉద్యమంలో అమరుల పాత్ర కీలకమని మాదిగ అమరుల త్యాగాలు మరువలేవని ఎటువంటి లోపాలు లేని ఎస్సీ వర్గీకరణ సాధించి అమరులకు అంకితం ఇస్తామని అమరుల ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ సారథ్యంలో అంతిమ దిశకు విజయతీరాలకు చేరిందని మన బిడ్డల భవిష్యత్తుకై మన హక్కుల సాధనకై అసలు బాసిన మరులను స్మరిస్తూ ఖమ్మం జిల్లా లో గ్రామ గ్రామాన మాదిగ అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులకు నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎంఎస్పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు గట్టి గుండె కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తాలూరి ప్రకాశం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తోటపల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ భాగయత్ లోని కాలబైరవాలయంలో మట్టి విగ్రహాల చోరీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26( నిజం చెబుతాం) ఉప్పల్ బాగాయత్తు లోని స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయము నందు గత శివరాత్రికి ఏర్పాటుచేసిన వినాయక విగ్రహము, శివుడి విగ్రహము వివాహిని అమ్మవారి మట్టి విగ్రహము లను ఐదు పడగల నాగ శేషు రాయి విగ్రహమును మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని అర్చకులు రామకృష్ణ శర్మ, కన్నయ్య పంతులు ఆలయ కమిటీ కంచ మీద శివయ్య ఏలూరు నరసింహారెడ్డి, తెలిపారు, వెడల్పాటి స్థలమునందు గుమ్మడి వత్తులు వెలిగించడానికి ఏర్పాటు చేసిన స్థలంలో ఈ విగ్రహాలను గత శివరాత్రి రోజు ఏర్పాటు చేయడమైనది, బుధవారం శివరాత్రి సందర్భంగా తీసుకోవడానికి అవకాశం లేకుండా ఉన్నది కాబట్టి తదుపరి కార్యాచరణను తెలియజేస్తామన్నారు,

## అక్రమ మద్యం అమ్మకాలపై కొరడా జులిపించిన ఏ.యస్.పి రాజేష్ మీనా



నిర్మల్ జిల్లా, స్టాఫ్ రిపోర్టర్, ఫిబ్రవరి 26(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) మండలం లో అక్రమంగా విక్రయిస్తున్న మధ్యాన్ని సీజ్ చేసినట్టు ఏ.యస్.పి రాజేష్ మీనా తెలిపారు.వివరల్లోకి వెళ్తే యం.యల్.సి ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్మల్ రూరల్ సి.ఐ కృష్ణతో ఏ.ఎస్.పి ఆకస్మిక తనిఖీ నిర్వహించగా గ్రామానికి చెందిన పోశెట్టి ఇంట్లో భారీ మొత్తంలో మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు తెలిపారు.సీజ్ చేసిన మద్యం విలువ దాదాపు (ఒక లక్ష) రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.

## రైతంగానికి యూరియా కొరత లేకుండా చూస్తాం

### - మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్.



నిజం చెపుతాం: లక్ష్మణచాంద ప్రతినిధి26,మండలం లోని రైతంగానికి యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు లక్ష్మణచాంద తాజా మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ తెలిపారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు లు ఇద్దరూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో ఫోన్లో మాట్లాడినట్లు తాజా మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ తెలిపారు. ఒక వంద నలభై టన్నుల యూరియా మండలంకు రాబోతుంది అని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. రైతు క్షేమం తమ ఎజెండా అని ఓస రాజేశ్వర్ అన్నారు. డీలర్స్, సహకార సంఘాల అందరు సహకారం అందించాలి అని అన్నారు. ప్రస్తుతం మండలంలో యూరియా అందుబాటులో ఉంది అని రైతులకు ఓస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తులతో నిండిన శివాలయాలు




### - కిటకిటలాడిన భక్త జనాలు
### - నేడు బాబాపూర్ లో రథోత్సవం.

నిర్మల్ డివిజన్ ప్రతినిధి 26,(నిజం చెపుతాం)అతి పురాతనమైన శివాలయాలలో ఒకటైన నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం బాబా పూర్ శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తులతో ఆలయ మొత్తం కిటకిటలాడింది. భక్తులు తమ కోరికలను, తమ మొక్కులను తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరియు భక్తులు తమ కోరికలు తీర్చేందుకు ఆలయం చుట్టూ కోడెలను తిప్పుతూ ప్రదక్షిణలు చేశారు. అంతేకాకుండా నేడు రథోత్సవం కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మణ చందా, మల్లాపూర్, మాచాపూర్, ముని పెల్లి, పిచర, రాచాపూర్, మరియు తదితర గ్రామాల శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలను తీర్చుకున్నారు.

# మోతెగడ్డ వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలు అందజేసిన

## - మాజీఅధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు



భద్రాచలం ఫిబ్రవరి 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వరి శివాలయంలో శివనామ స్మరణతో మార్మోగిన ఇస్లావత్ తండా



తిరుమలాయపాలెం జనవరి 26 నిజం చెపుతాం న్యూస్,,మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని ఇస్లావత్ తండాలో వేములవాడ రాజరాజేశ్వరి శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో వేములవాడ రాజరాజేశ్వరి శివాలయంలో విద్యుత్ కాంతులతో భక్తులకు శివాలయం దర్శనమిచ్చింది ఇస్లావత్ తండా గ్రామస్తులు శివాలయం దగ్గర ఏర్పాటుచేసిన నీటి కొలనులో భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానము ఆచరించి అత్యంత భక్తి శ్రద్ధలతో శివుని దర్శించుకుని పవిత్ర మనసుతో తమ ముక్కుల్ని చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని ఆ దేవుని దర్శించుకుని మోక్కుని చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన మొక్కులు తీరుస్తాడని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇస్లావతండాక శివనామ భక్తులు ఇస్లావత్ యుగంధర్ ఇస్లావత్ గడ్డం రవి, నగేష్,మంగీలాల్ మనకు దొబ్బులో సురేష్ అమ్మి,సిరా రవి, రాజు,లఘుపతి ప్రసాద్ సురేష్ భాష మోహన్ రవి బోజ్జా తదితరులు పాల్గొన్నారు

# కీమోథెరపీ సమయంలో బలహీనంగా తయారయ్యాను

కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ క్యాన్సర్ బారినపడి, ప్రస్తుతం కోలుకుంటున్న సంగతి తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్–బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న స్పోర్ట్స్ ఓరియెంటెడ్ మూవీలో శివన్న ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా, క్యాన్సర్ బారినపడినప్పుడు తన అనుభవాల గురించి ఆయన ఓ ఇంటర్వ్యూలో వివరించారు. తనకు క్యాన్సర్ ఉన్నట్టు గతేడాది ఏప్రిల్ లో తెలిసిందని వెల్లడించారు. ఆ సమయంలో తన చేతిలో అనేక సినిమాలు ఉన్నాయని... కొన్ని అనారోగ్య లక్షణాలు కనిపించడంతో, రెస్ట్ లేకపోవడం వల్ల అయ్యుంటుందని భావించానని వివరించారు. ఆ లక్షణాలు ఎంతకీ నయం కాకపోవడంతో వైద్య పరీక్షలు చేయించుకున్నానని, క్యాన్సర్ అని తేలిందని తెలిపారు. నాకు క్యాన్సర్ అని తెలియగానే ఎంతో ఆందోళనకు గురయ్యాను. అయితే కుటుంబ సభ్యులు, అభిమానులు, డాక్టర్లు ఇచ్చిన ధైర్యంతో మళ్లీ మామూలు మనిషిని అయ్యాను. కీమోథెరపీ సమయంలో చాలా బలహీనంగా తయారయ్యాను, ఎంతో నీరసంగా అనిపించేది. కీమోథెరపీ తీసుకుంటూనే కొన్ని సినిమాల చిత్రీకరణలో పాల్గొన్నాను. క్యాన్సర్ ట్రీట్ మెంట్ అనంతరం ఆహార అలవాట్లపై దృష్టి సారించాను. యోగా ఇప్పుడు నా జీవితంలో ఓ భాగమైంది. వచ్చే నెల మొదటి వారం నుంచి మళ్లీ సినిమాలతో బిజీ అవుతాను. తెలుగులో రామ్ చరణ్ చిత్రంలో నటిస్తున్నాను. కొన్ని రోజులు ఆ సినిమా షూటింగ్ లో పాల్గొంటాను. ఈ చిత్రంలో నా రోల్ చూస్తే ఎంతో స్పెషల్ గా ఉంటుంది" అని శివ రాజ్ కుమార్ వివరించారు. కాగా, క్యాన్సర్ అని నిర్ధారణ అయ్యాక శివన్న అమెరికా వెళ్లి చికిత్స పొందారు. కొన్ని నెలల పాటు అమెరికాలోనే ఉన్న ఆయన ఇటీవలే బెంగళూరు తిరిగొచ్చారు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు.

# చలో ఢిల్లీ ఫిబ్రవరి 28న జరుగు సదస్సు ను జయప్రదం చేయండి

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మాజీ సర్పంచ్ కూసు అప్పారావు




పాలేరు ఫిబ్రవరి 26 నిజం చెప్పుతం న్యూస్,,ఆర్ ఎస్ ఎస్ బీజేపీ ఫాసిస్టు కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం,ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ దేవర సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాలను నిర్మించాలని ఆర్ఎస్ఎస్ బిజెపి కేవలం ఫెడరల్లిజం పై దాడి చేయడమే కాకుండా, లౌకికవాదం పై దాడిని, మతపరమైన విభజనను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని. శ్రామిక వర్గ ఐక్యతబిశ్రమజీవులు ఐక్యత, కార్మిక వర్గం రైతుల ఐక్యత సామాజికంగా పీడిత దోపిడీకి గురవుతున్న ప్రజల ఐక్యత మతతత్వ కార్పొరేట్ ఆర్ఎస్ఎస్ బిజెపి పాసిస్టు శక్తులకు తీవ్రమైన స్వేచ్ఛను రక్షించడం విస్తరించడం మన బాధ్యత అని ఈరోజు తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో జరిగిన జనరల్ బాడీ లో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్(ప్రజాపంద) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సీనియర్ నాయకులు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు పాల్గొని అన్నారు.సంఘటిత, అసంఘటిత, కార్మికుల కోసం కాదని వ్యవసాయ కూలీలు భూమిలేని మరియు పేద రైతులు చిన్న మరియు సన్నగా రైతులు ఆశ వర్కర్స్, అంగన్వాడి, మరియు మధ్యాహ్న భోజన పథక కార్మికులకు కాదని అధిక సంఖ్యలో ఉన్న ఎస్టీ. ఎస్సీ. ఓబీసీ. ప్రజానీకం కాదని దిగజారిన రోజువారి ఆదాయంతో ఉన్న ధనికులు పేదల మధ్య సంపద అసమానతలు అనేది ఆర్ఎస్ఎస్ బిజెపి యొక్క సబ్కా వికాస్ ఆర్థిక అభివృద్ధి నమూనా అని అప్పారావు అన్నారు. 28 ఫిబ్రవరి 2025న భారత దేశ రాజధాని ఢిల్లీలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని దేశంలోని సోదరీ సోదరుల మద్దతు సంఘీభావం కోసం అంతిమంగా తమ పరిస్థితులను మార్చుకునేందుకు ప్రజలు సమాయత్తమ అవుతారని ఆశిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపిని ఓడించి నూతన ప్రజాస్వామ్య భారతదేశ కోసం సోషలిస్టు భారతదేశం కోసం ముందుకు సాగాలని ప్రజలకి కూసు అప్పారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంద) ఖమ్మం జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. అఖిలభారత ప్రగతిల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆరంపల వెంకన్న. మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు (ఎస్ వి ) తిరుమలాయపాలెం మండల( పి వై ల్ ) అధ్యక్షులు ఉన్న నరేష్. మాస్ లైన్ నాయకులు పమ్మి జగదీష్. ఉన్నావ్ నాగేశ్వరరావు. పి డి ఎస్ యూ పాలేరు నాయకుడు తిమ్మిడి రఘుబాబు. బండ్ల విజయ్. ఎస్ కే కైరన్ బి. నల్లగాటి వెంకన్న. వీరదాసు రాము. సిహెచ్ సందీప్. గోకినపల్లి సైదులు . పద్మ.తదితరులు.

# ఐశ్వర్య మహిళా శక్తి సభ్యుల ఆధ్వర్యంలో.. భక్తులకు పులిహోర పంపిణీ





చర్ల ఫిబ్రవరి 26 (నిజం చెపుతాం ) మండలం లోని తేగడ గ్రామంలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐశ్వర్య మహిళా శక్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సరస్వతి విద్యానికేతన్ బితేగడ వారి సహకారంతో ఉచితంగా తాగునీరు, రాగి జావ, మజ్జిగ, పానకం, పులిహోర వేలాది మంది భక్తులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేగడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యంలో భక్తులకు సేవలందించడం చాలా అభినందనీయమని, మహిళలు సేవా కార్యక్రమాల్లోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఐశ్వర్య మహిళా శక్తి మరింత బలోపేతమై సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.సరస్వతి విద్యానికేతన్ హెచ్ఎం లిఖిత మాట్లాడుతూ తేగడ గ్రామంలో ఐశ్వర్య మహిళా శక్తి సంఘం భక్తులకు సేవలందించడం గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో తాను భాగమైనందుకు గర్వపడుతున్నానన్నారు. సేవలో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు తేగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హర్షిని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, శ్రీ సరస్వతి విద్యానికేతన్ హెచ్ఎం లిఖిత , గ్రామ పెద్దలు వీర వెంకట కుమార రాజా , కంద్రపు చిట్టిబాబు ,సావిత్రి, సంజీవ రెడ్డి , మురళి ,సామి రెడ్డి నరసింహారెడ్డి ,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంబు నాగలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలు

## - కాకరవాయి పెద్ద గుట్ట సమీపంలో వెలిసిన నాగ లింగేశ్వర స్వామి
## - తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం పులకించిన పెద్దగుట్ట

తిరుమలాయపాలెం ఫిబ్రవరి 26 నిజం చెబుతాం న్యూస్,,శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోనున్న క్షవ క్షేత్రాలు గ్రామ పరిధిలోని కాకరవాయి నాగలింగేశ్వర దేవాలయం అత్యంత అలంకరణ ప్రాయంగా విద్యుత్ కాంతులతో భక్తులకు పెద్దగుట్ట దర్శనమిచ్చింది,కాకరవాయి గ్రామస్తులు మాట్లాడుతూ నాగలింగేశ్వర స్వామికి అత్యంత




ప్రీతికరమైన రోజు శివరాత్రి అని ఆ దేవదేవుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన కోరికలు తీరుస్తాడని వారు తెలిపారు. నామలింగేశ్వర స్వామి దేవాలయానికి కాకరవాయి గ్రామంలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి ఎక్కువ జాము నుంచే నాగ లింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చి పెద్దగుట్ట ఈ సంవత్సరం లాగానే వచ్చే సంవత్సరం కూడా ప్రత్యేక పూజలు ఏర్పాటుకు . పెద్దగుట్ట లో ప్రత్యేక పురోహితులు వేదమంత్రాలు మధ్య భక్తులకు అర్చనలు దీపారాధన అభిషేకాలను నిర్వహించారు. కుల పేదలు లేకుండా అందరిని సమానంగా ఉండేలా ఆ దేవుడు మమ్ముల చల్లగా చూస్తున్నాడని కాకరవాయి గ్రామస్తులు కోరారు,

# భక్తి భావంతో నిండిన శివాలయాలు..







## -ఉమ్మడి జిల్లాలో ఘనంగా శివరాత్రి వేడుకలు
## -శివాలయాలకు తరలివచ్చిన భక్తులు

ఫిబ్రవరి 26 ఉమ్మడి ఖమ్మం బ్యూరో (నిజం న్యూస్) మహా శివరాత్రి పర్వదినాన ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఎక్కడ చూసినా శివనామస్మరణతో మారుమోగాయి.బుధవారం తెల్లవారుజామున నుండి శివాలయాలకు భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని శివాలయాలకు భక్తులతో కిటకిటలాడాయి.చర్ల మండలంలోని తేగడ, పూజారి గుడెం గ్రామంలో గల శివాలయాలకు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు.భక్తిశ్రద్ధలతో శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..తేగడ శివాలయం వద్ద ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు శ్రీ సరస్వతి విద్యా నికేతన్ సహకారంతో భక్తులకు ఉచిత మజ్జిగ,పాలు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు అలవాల పార్వతి, అధ్యక్షురాలు మద్ది లక్ష్మీబాయి , కార్యదర్శి సంగీతలక్ష్మి, ఉపాధ్యక్షురాలు నాగమణి కార్యవర్గ సభ్యులు స్వప్న సౌజన్య స్వరూప జ్యోతి కుమారి తదితరులు పాల్గొన్నారు....